


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కర్నూలు నంద్యాల

శనివారం | 09 ఆగస్టు 2025

పేజీలు 8




మహానంది క్షేత్రంలో వరలక్ష్మీ అమ్మవారిని ఉత్సవంగా తీసుకొని వస్తున్న దృశ్యం

**మహానంది , మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రంలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని మూడవ శుక్రవారం రోజున వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలను వైభవంగా నిర్వహించారు. శుక్రవారం మహానంది క్షేత్రంలో స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి ఉత్సవంగా అభిషేక మండపానికి చేర్చారు. పీటంపై కొలువుదీర్చి పుష్ప, పసుపు

మిగతా 2లో

## వైభవంగా సామూహిక

# వరలక్ష్మీ వ్రతాలు



వ్రత కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

- అట్టహాసంగా ఆరంభమైన శ్రీ రాఘవేంద్రుల సప్తరాత్రోత్సవాలు
- ధ్వజారోహణతో గురు నామస్మరణ
- తుంగభద్రతీరం..వేద మంత్రోత్సవాలతో పావనం
- లక్ష్మీపూజ,గురుపూజ,అశ్వపూజలు చేపట్టిన మఠం పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్రతీర్థులు



అశ్వపూజల్లో శ్రీ మఠం పీఠాధిపతి



గోపూజలో శ్రీ మఠం పీఠాధిపతి

**మంత్రాలయం,(ఎమ్మిగనూరు, మేజర్ న్యూస్ (ప్రతినిధి) :** మంత్రాలయంలో వెలసిన గురుదేవులు శ్రీ రాఘవేంద్ర స్వామి కలియుగ భక్తుల పాలిట కల్పత రువుగా బాసి ల్లుతున్నారు. మద్వమఠం శ్రీ మఠంలో శ్రీ రాఘవేంద్రుల 354వ సప్తరాత్రోత్సవాలను శుక్రవారం శ్రీ మఠం పీఠాదిపతులు శ్రీ సుభుదేంద్ర తీర్థులు ద్వజారోహన కార్యక్రమంలో ఉత్సవాలను ఆరంభించారు.ఉదయం నుండి స్వాముల వారి మూల బృందావనానికి విశిష్ట పూజలు చేపట్టారు.

మిగతా 2లో

## భక్తుల కలియుగ కల్పతరువు

# శ్రీ గురు రాఘవేంద్రులు



ధ్వజారోహణలో పీఠాధిపతులు

## శ్రీశైలం డ్యాంకు

# కొనసాగుతున్న వరద

- ఇన్ ఫ్లో 63,383 క్యూసెక్కులు
- అవుట్ ఫ్లో 63,676 క్యూసెక్కులు
- 878.90 అడుగులకు చేరిన నీటిమట్టం



2లో

# డ్యాన్స్ 'మాస్టార్'

- కెజిబివి ఉపాధ్యాయినీలతో డిఇఓ డ్యాన్స్ వీడియో వైరల్
- అశ్లీలంగా లేకపోయినా స్థాయి మరిచారంటూ విమర్శలు..



**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** మాస్టరూ.. మాస్టారూ అంటూ ఒక సినిమాలో హీరో విద్యార్థులతో కలిసి

మిగతా 2లో

## శ్రీశైలంలో వైభవంగా

# సామూహిక వరలక్ష్మీ వ్రతములు

- ధర్మప్రచారంలో భాగంగా ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలు
- వ్రతములో పాల్గొనవారందరికీ చీర,రవికవస్త్రం,వృక్ష ప్రసాదం అందజేత
- వ్రతంలో పాల్గొన్న 1600 మందికి శ్రీస్వామి అమ్మవార్ల దర్శనం,అన్న ప్రసాదాల సౌకర్యం



2లో

# ప్రతి పౌరుడు దేశభక్తిని కలిగి ఉండాలి

కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** ప్రతి పౌరుడు దేశభక్తిని కలిగి ఉండాలని,అంకితభావంతో దేశాభివృద్ధి కి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా తెలియజేశారు.శుక్రవారం సాయంకాలం కలెక్టరేట్ గాంధీ విగ్రహం దగ్గర నిర్వహించిన హర్ ఘర్ తిరంగా క్యాండిల్ లైట్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తన సతీమణితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు,

మిగతా 2లో

## హైటెక్ వ్యభిచారం ముఠాల

# నిర్వాహకులు అరెస్టు

- వ్యభిచారంలో పట్టుబడ్డ జాతీయ పార్టీకి చెందిన జిల్లా నాయకురాలు
- అమాయకులను రొంపిలోకి దింపుతున్న వ్యబిచార ముఠా



పట్టుబడ్డ ముఠాను చూపిస్తున్న పోలీసులు

# భక్తుల కలియుగ కల్పతరువు..శ్రీ రాఘవేంద్రులు

(మొదటి పేజి తరువాయి)

విశేష పంచామృతాభిషేకం గావించారు. మూలరాములకు ప్రీ మఠం పీఠాదిపతులు ప్రీ సుభుదేంద్ర తీర్థులు పాదపూజలను చేపట్టారు. వరలక్ష్మి వ్రతం పర్వదిన పురస్కరించుకుని ఆలయంలో మంచాలమ్మకు పూజలు చేశారు. అలాగే లక్ష్మిపూజలు చేసి గురుపూజలు గావించారు. సాయంత్ర 6 గంలటకు శ్రీ మఠం ప్రాంగణంలోకి భక్తులు అశేషంగా తరలిరాగా గోవిందానామ స్మరణలతో పావన తుంగభద్ర నదీ తీరం భక్తి పారవశ్యంతో పులకించింది. హరి, హరి ధ్వనుల మధ్య శ్రీ మఠంపై పీఠాదిపతులు శ్రీ శ్రీ స్వామిజీ చేతులమీదుగా ధ్వజారోహన చేపట్టారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో గోవుపూజ, అవ్వపూజ, ధ్వజపూజలు ఘనంగా చేపట్టారు. ఉదయం నుండి శ్రీ మఠంలో వేదమంత్రోచ్చారణలత మంత్రాలయం



భక్తులను ముగ్దులను చేసింది.

**ఆలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు :** శ్రీ మఠంలో కొలువై ఉన్న శ్రీ రాఘవేంద్ర స్వాముల 354వ సప్తరాత్రోత్సవాల్లో బాగంగా కర్ణాటక ప్రాంతానికి చెంది మాలురు వాసులు దాసవాణి కార్యాక్రమాలతో పాటు దర్మవరంకు చెందిన లలిత కళానికేతన్ బృందం చేపట్టిన కూచిపూడి నృత్య ప్రదర్శన అదరింప చేసాయి.

**శ్రీ మఠం దర్శనం భక్తులకు కామధేనువు .. పీఠాధిపతులు :** శ్రీ రాఘవేంద్ర స్వాముల 354వ సప్తరాత్రోత్సవాల ఆరంభంతో శ్రీమఠం పీఠాదిపతులు శ్రీ సుభుదేంద్ర తీర్థులు భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రీ మఠం దర్శనం భక్తు పాలిట కామదేవు, కల్పతరువు భాసిల్లుతూ సర్వపాపహరనం చేందుతారని పేర్కోన్నారు. శ్రీ మఠం విచ్చేయు భక్తులకు అన్ని సౌకర్యాలు శ్రీ మఠం మేనేజ్‌మెంట్ చూసుకుంటుందని ఇక్కడ ఏలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో శ్రీ మఠం మేనేజర్లు వెంకటేష్ జోషి, శ్రీనివాసరావు, ఏఏఓ మాదవశెట్టి, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహామూర్తి, సిఆర్ఓ వ్యాసరాజచార్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

(మొదటి పేజి తరువాయి)



ప్రత్యేక అలంకారంలో స్వామి వార్లు

అలంకారాలు చేశారు. అనంతరం వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ, హనుమంతు శర్మల వేదమంత్రాలతో ఆలయ ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి వరలక్ష్మి వ్రత ఉభయ దాతలు అవ్వారు గౌరీనాథ్, సరస్వతి దంపతులచే కంకణదారులను గావించి వరలక్ష్మి




పుష్కరిణిలో నిమజ్జనం చేస్తున్న దృశ్యాలు

వ్రత క్రతువులను నిర్వహించారు. అనంతరం మహిళలకు వాయనాలను అందించారు. గౌరీ అమ్మవారిని ఆలయంలోని పుష్కరిణిలో నిమజ్జన కార్యక్రమాన్ని గంగాదేవి పూజలను నిర్వహించారు. భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఇఓ మధు, పర్యవేక్షకులు శశిధర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, ఇన్‌స్పెక్టర్ నాగ మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రతములు



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** వరలక్ష్మీవ్రత పర్వదినాన్ని పురస్కరించుకుని జ్యోతిర్లింగా క్షేత్రం, అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన శ్రీశైలంలో శుక్రవారం ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతాలను వైభవంగా నిర్వహించారు.ఆలయ ఉత్తరద్వారం ఎదురుగా ఉన్న చంద్రవతి కల్యాణ మండపంలో ఈ ఉచిత సామూహిక వ్రతాంలో దాదాపు 1600 మంది పైగా భక్తులు పాల్గొన్నారు.కాగా ఈ వ్రతాలకు కావలసిన పూజాద్రవ్యాలన్నింటినీ దేవస్థానమే సమకూర్చింది.వ్రతకార్యక్రమంలో పాల్గొనే ప్రతి ఒక్కరికోసం వేరు వేరుగా కలశాలను నెలకొల్పి శాస్త్రోక్తంగాఈ వ్రతం జరిపించారు.ముందుగా మహాగణపతి పూజ జరిపించి శ్రీ స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు షోడశోపచార పూజలు నిర్వహించారు.అనంతరం వరలక్ష్మీవ్రతంలో భాగంగా భక్తులందరిచేత విడివిడిగా కలశస్థాపన చేయించి వరలక్ష్మీదేవివారిని సమంత్రకంగా ఆవాహన చేయడం జరిగింది. తరువాత శ్రీసూక్త విధానంలో వ్రతకల్పపూర్వకంగా వరలక్ష్మీదేవివారికి షోడశోపచార పూజలు జరిపించబడ్డాయి. అనంతరం అధ్యాపక (స్థానాచార్యులు) వ్రతకథను పఠించి వ్రతమహిమావిశేషాలను భక్తులకు తెలియజేశారు.చివరగా నీరాజన మంత్రపుష్పాలను జరిపి వ్రతసమాప్తి చేయబడింది.వ్రతాన్నిజరిపించుకున్న వారందరికీ,చీర,రవికవస్త్రం, పూలు, గాజులు,కంకణాలు, వృక్షప్రసాదంగా తులసి,ఉసిరి మొక్కలు,పుస్తక ప్రసాదంగా శ్రీశైలప్రభ మాసపత్రిక,మూడు రకాల ప్రసాదాలు అందజేశారు.వ్రతానంతరం భక్తులందరికీ ప్రత్యేక క్యూలైన్ ద్వారా స్వామిఅమ్మవార్లదర్శనం కల్పించబడింది.దర్శనానంతరం దేవస్థానంఅన్నపూర్ణ భవనం నందు భక్తులందరికీ అన్నప్రసాదాలు ఏర్పాటు సౌకర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు దంపతులు, డిప్యూటీ కార్యనిర్వహణాధికారి ఆర్.రమణమ్మ,ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఎం. హరిదాసు,స్వామివార్ల ప్రధానార్చకులు హెచ్. వీరయ్యస్వామి, అమ్మవారి ప్రధానార్చకులు యం.ఉమానాగేశ్వరశాస్త్రి,సీనియర్ వేదపండితులు గంటి రాధకృష్ణ శర్మ,అధ్యాపక యం.పూర్ణానందం,పలువురుఅర్చకస్వాములు, వేద పండితులు,పలు విభాగాల పర్యవేక్షకులు సిబ్బంది పాల్గొన్నారు.



**శ్రీశైలంలో చేసే పుణ్యకార్యానికి వెయ్యింతల ఫలితం: ఈవో :** శ్రీశైలంలో చేసేఏపుణ్యకార్యమైనా వెయ్యింతల ఫలితాన్నిస్తుందని పురాణాల్లో చెప్పినట్లు ఈవో యం.శ్రీనివాసరావు పేర్కొన్నారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా శ్రీశైలంలో నిర్వహించిన ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జ్యోతిర్లింగం, శక్తిపీఠం కలసిన పవిత్రక్షేత్రంలో వ్రతం నిర్వహించుకునే వారు ఎంతో అదృష్టవంతులని తెలిపారు.





# శ్రీశైలం డ్యాంకు కొనసాగుతున్న వరద

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** కృష్ణానది పరివాహక ప్రాంతాల నుండి శ్రీశైలం డ్యాంకు వరద నీటి ప్రవాహం కొనసాగుతోంది.శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయానికి జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల విద్యుత్ ఉత్పత్తి ద్వారా 63,383 క్యూసెక్కుల వరద నీరు వచ్చి శ్రీశైలానికీ చేరింది.వరద నీరు ప్రవాహం తగ్గటంతో పాటు విద్యుత్ ఉత్పత్తి చేపట్టడంతో డ్యాం నీటిమట్టం క్రమంగా తగ్గుతోంది.జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు నీటి నిల్వ సామర్థ్యం 215.8070 టీఎంసీలు.కాగా ప్రస్తుతం 878.90 అడుగులు,నీటి నిల్వ సామర్థ్యం 182.2185 టీఎంసీలుగా నమోదైంది.జలాశయం బ్యాక్ వాటర్ ద్వారా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కు 35 వేల క్యూసెక్కులు,హెచ్ఎన్ఎస్ఎస్ కు 2,818 క్యూసెక్కులు,మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 2,400 క్యూసెక్కుల నీటిని విడుదల చేయగా..నీటి ఆవిరి రూపంలో 207 క్యూసెక్కుల నీరు ఆవిరి అయింది.గడచిన 24 గంటల వ్యవధిలో కుడిగట్టు జల విద్యుత్ కేంద్రంలో 30,575 క్యూసెక్కుల నీటిని వినియోగించుకొని 15.117 మిలియన్ యూనిట్లు,ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో 35,899 క్యూసెక్కుల నీటిని వినియోగించుకొని 15.308 మిలియన్ యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేశారు.విద్యుత్ ఉత్పత్తి అనంతరం వాటి ఆ నీటిని నాగార్జున సాగర్ కు విడుదల చేశారు.అలాగే ప్రస్తుతం రెండు జలవిద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి ద్వారా 63,676 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

# డ్యాన్స్ 'మాస్టార్'

(మొదటి పేజి తరువాయి)

డ్యాన్స్ చేయడం చాలా మంది చూసే ఉంటారు. సినిమా చూసిన వాళ్లు ఆ పాటకు చప్పట్లు కూడా కొట్టే ఉంటారు. అలాంటిది నిజ జీవితంలో తారసపడితే డ్యాన్స్‌లో అశ్లీలత లేకపోయినా ఎబ్బెట్టుగానే ఉంటుందనడంలో సందేహం లేదు. అదీ కెజిబివి మహిళా ఉపాధ్యాయులకు నిర్వహించిన శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమంలో ఆటపాటలకు జిల్లా విద్యాశాఖాధికారే స్టెప్పులు వేసారు. ఆ వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. నన్నూరులోని లక్ష్మి శ్రీనివాస బిఇడి కళాశాలలో ఉపాధ్యాయినిలకు శిక్షణా శిబిరం ముగిసిన తర్వాత వారంతా ఆటలపాటలతో మునిగితేలారు. శిబిరం ముగింపు నేపధ్యంలో ఉపాధ్యాయినిలతో కలిసి ఆడిపాడారు అలరించారు కర్నూలు జిల్లా డిఇఓ శ్యామ్యూల్‌పాల్. ఉపాధ్యాయినిలు చుట్టూ ఆడిపాడుతూ ఉంటే మధ్యలో డిఇఓ శ్యామ్యూల్‌పాల్ డ్యాన్స్'మాస్టర్'గా మారి డ్యాన్సులు చేశారు. దీన్ని వీడియో తీసిన వారు సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేశారు. ఉపాధ్యాయినిల కోరిక మేరకు వారితో కలిసిపోయి డ్యాన్స్ 'మాస్టార్' అయిన డిఇఓ తీరు విమర్శలకు దారి తీస్తోంది. ఉపాధ్యాయినిలు కోరే ఉండవచ్చు కానీ జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారి స్థాయి మరిచి ఉపాధ్యాయినిలతో ఇలా వ్యవహరించడాన్ని విద్యాశాఖలోని చాలా మంది తప్పుపడుతున్నారు. ఉపాధ్యాయినిలతో కలిసి డిఇఓ వేసిన స్టెప్పుల్లో ఎక్కడా అశ్లీలత కనిపించకపోయినా ఆదర్శంగా ఉండాల్సిన వాళ్లు ఇలా డ్యాన్స్‌లు చేయడం ఏమిటన్న ప్రశ్న వినిపిస్తోంది.

**ఉపాధ్యాయినీల కోరిక మేరకే డ్యాన్స్ చేశా : శ్యామ్యూల్‌పాల్ :** కెజిబివి ఉపాధ్యాయుల శిక్షణా శిబిరం ముగింపు సందర్భంగా వారి కోరిక మేరకు ఉపాధ్యాయినిలతో కలిసి డ్యాన్స్ చేశానని, తానెక్కడా అశ్లీలంగా గానీ, అసభ్యకరంగా కానీ వ్యవహరించలేదు అన్నారు డిఇఓ. ప్రతి ఏటా ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. ఈ శిక్షణా శిబిరంలో తాను డ్యాన్స్ చేయడాన్ని కొందరు పని గట్టుకుని వీడియో తీసి వైరల్ చేస్తున్నారని, తాను తప్పుగా వ్యవహరించలేదని ఆయన స్పష్టం చేశారు. తాను కఠినంగా ఉండడాన్ని జీర్ణించుకోలేని కొందరు వీడియో తీసి వైరల్ చేసి ఉంటారని ఆయన చెప్పారు.

# ప్రతి పౌరుడు దేశభక్తిని కలిగి ఉండాలి

(మొదటి పేజి తరువాయి)



అధికారులు మువ్వన్నెల జెండా చేత బట్టి, కొవ్వొత్తుల వెలుగుతో దేశభక్తి నినాదాలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ...కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు 'హర్ ఘర్ తిరంగా' (ప్రతి ఇంటి పై మువ్వన్నెల జండా) కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం ప్రతి భారతీయుడు తమ ఇళ్ల పైన జాతీయ జెండాను గర్వంగా ఎగురవేసి వారి లో దేశ భక్తి పెంపొందించడం అని తెలిపారు. మన దేశ చరిత్ర, సంస్కృతి, వారసత్వం గురించి తెలుసుకోవడం ద్వారా దేశం పట్ల గౌరవం పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు.. జాతీయ జెండా, జాతీయ గీతం వంటి జాతీయ చిహ్నాలను గౌరవించడం దేశభక్తికి చిహ్నాం అని విద్యార్థులకు తెలియచేశారు..క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా మెలగడం కూడా దేశభక్తిలో భాగమే అని, విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించడానికి పాఠశాలలు, కుటుంబాలు మరియు సమాజం కృషి చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.హర్ ఘర్ తిరంగా ప్రదర్శనలో జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి, డిపిఓ భాస్కర్, సీఈవో సెట్కూర్ వేణుగోపాల్, పి ఆర్ ఎస్ ఈ మద్దన్న, జిల్లా టూరిజం అధికారి లక్ష్మీనారాయణ, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ తదితర అధికారులు, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు
# ఇంటింటికి తెలుగుదేశం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నంద్యాల పట్టణం 7వ వార్డు ఫరూక్ నగర్‌లో వార్డు ఇన్‌చార్జ్ కైలాస్ ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టీడీపీ రాష్ట్ర నాయకులు ఎన్ఎండి ఫ యాజ్ హాజరై వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి ఏడాది కాలంలో కూట మి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించి కరపత్రాలు అందించారు. వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. కూటమి ప్రభుత్వం పనితీరుపై ప్రజలు


కరపత్రాలు అందజేస్తున్న ఎన్ఎండి ఫయాజ్

సంతోషంగా ఉండటం తనకు సంతృప్తి ఇచ్చిందన్నారు. ఇచ్చిన మాటకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు కామిని మల్లికార్జున, ఉప్పరి సురేష్, గోవింద నాయుడు, వార్డు నాయకులు అబ్దుల్ గఫార్, ఈశ్వర్, సుభాన్, ఖాజా, తదితరులు పాల్గొన్నారు.

# ఫిజిక్స్‌పై ఓరియేంటేషన్ శిక్షణా తరగతులు



**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఇంటర్మీడియెట్ విద్యామండలి కార్యదర్శి ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణయ్య ఆధ్వర్యంలో ఫిజిక్స్ అప్లాన్ ఓరియేంటేషన్ శిక్షణా తరగతులు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న అన్ని ఫిజిక్స్ లెక్చరర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో రీసోర్స్ పర్సన్లుగా మద్దిలేటి స్వామి, సుకుమార్‌లు పాల్గొన్నారు.

# బదిలీ అయిన బ్యాంకు మేనేజర్‌కు సన్మానం
## – వైసీపీ నాయకులు


గంగాధర్‌ను సన్మానిస్తున్న వైసీపీ నాయకులు

**సంజామలమేజర్,న్యూస్ః** సంజామల మండల పరిధిలోని ఆకుమళ్ల గ్రామంలోని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ గంగాధర్‌ను వైసీపీ నాయకులు గౌరిగారి నాగేశ్వర రెడ్డి శుక్రవారం ఘనంగా సన్మానించారు. సాధారణ బదిలీలో భాగంగా ఆకుమళ్ల ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు నుండి కర్నూలు జిల్లా గూడూరు మండలానికి బదిలీ అయ్యారు. ఈ విషయం తెలుసుకున్న వైసీపీ నాయకులు, గ్రామ నాయకులు, ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ గంగాధర్ మాట్లాడుతూ ఈ నెల 14న బ్యాంకు నుండి రిలీవ్ అవుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర రెడ్డి, ఏరాశి ప్రసాద రెడ్డి, ధర్మా రెడ్డి, కైప రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా స్పెషల్ డ్రైవ్ – ఎస్పీ విక్రాంత్‌పాటిల్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ ః** రోడ్డు ప్రమాదాల నియంత్రణ చర్యల్లో బాగంగా ఆగస్టు నెలంతా రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని రాష్ట్ర డిజీపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి



నట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ తెలిపారు. ఈ నెల 10వ తేదీ వరకు మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై డ్రంక్‌అండ్ డ్రైవ్ స్పెషల్ డ్రైవ్, ఈనెల 11నుండి 17వరకు అతి వేగంగా వెళ్లే వాహనాలపై స్పెషల్ డ్రైవ్, ఈ నెల 18 నుండి 24వరకు హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపే వారిపై హెల్మెట్ డ్రైవ్, 25నుండి 31వరకు ప్రమాదాలకు ఎక్కువగా గురయ్యే ప్రాంతాలను గుర్తించేందుకు బ్లాక్ స్పాట్ గుర్తింపు డ్రైవ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. జనవరి నుండి ఇప్పటివరకు మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై 5397డ్రంక్‌అండ్ డ్రైవ్, బహిరంగంగా మద్యం సేవిస్తున్న వారిపై 11,362 ఓపెన్ డ్రింక్ కేసులు నమోదు చేశామని ఆయన తెలిపారు.

# మండలంలో వరమహాలక్ష్మీ పూజలు



**హొళగుంద,మేజర్‌న్యూస్ :** పవిత్ర శ్రావణమాసంలో శుక్రవారం వరమహాలక్ష్మీ పూజా కార్యక్రమాలను మండలంలోని భక్తులు భక్తిశ్రద్ధలతో చేశారు. ఇంటిల్లి పాదిగా మహిళలు వరమహాలక్ష్మీ ప్రతిమను ఏర్పాటు చేసి విశేషంగా అలంకరించి పూజలను చేశారు. పూలు, పండ్లు,ధాన్యాలు,ధనం సమర్పించి పూజా కార్యక్రమాలను జరిపించారు.ముత్తైద మహిళలకు వాయనాలను అందించారు.స్థానిక వరమహాలక్ష్మీ దేవి దేవాలయంలో కూడా భక్తులు దేవికి ప్రత్యేకంగా పూజాలను జరిపించి మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్త మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.దేవతల దేవాలయాలో భక్తుల సందడి నెలకొంది.

# కర్నూలు ఎంపికి రాఖీ కట్టిన నంద్యాల ఎంపి



**కర్నూలు, మేజర్‌న్యూస్ ః** రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరా జుకి నంద్యాల ఎంపి బైరెడ్డి శబరి రాఖీ కట్టారు. ఢిల్లీలోని పార్లమెంట్‌లో శుక్రవారం ఎంపి నాగరాజుకు ఆమె రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దేవుడి ఆశీస్సులతో శబరి ఎప్పుడూ ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని నాగరాజు ఆకాంక్షించారు.

# జోయాలుక్కాస్‌లో 25శాతం ఆఫర్లు
## – వరలక్ష్మీ వ్రతం పండుగ ప్రత్యేకం
## – బ్రాంచ్ మేనేజర్ చంద్రమోహన్

**కర్నూలు జడ్పి, మేజర్‌న్యూస్ ః** కర్నూలు నగరంలోని జోయాలుక్కాస్ షోరూమ్ నందు వరలక్ష్మి వ్రతంను పురస్కరించుకుని డైమండ్స్, అన్ కట్ డైమండ్స్‌పై 25శాతం ఆఫర్లు ఇవ్వనున్నట్లు బ్రాంచ్ మేనేజర్ చంద్రమోహన్ తెలిపారు. శుక్రవారం షోరూం నందు సిబ్బందితో వరమహాలక్ష్మి వ్రతం పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక లక్ష రూపాయలు అంతకంటే ఎక్కువ విలువైన గోల్డ్ మరియు ప్రెషర్స్ స్టోన్ జువెలరీ కొనుగోలు చేసిన వినియోగదారులకు ఐదు గ్రాముల సిల్వర్ బార్ ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ ప్రత్యేక ఆఫర్లు ఈ నెల 8నుంచి 17వ తేదీ వరకు కొనసాగుతాయని ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం


మాట్లాడుతున్న బ్రాంచి మేనేజర్ చంద్రమోహన్

చేసుకోవాలని కోరారు. ప్రపంచ వ్యాప్తంగా తమ బ్రాంచ్‌లు 105వరకు ఉన్నాయని ఇందులో ఇంటర్‌నేషనల్ స్థాయిలో 58, రాష్ట్ర స్థాయిలో 15ఉన్నట్లు తెలిపారు. త్వరలో మరో 3బ్రాంచీలు ప్రారంభం కానున్నట్లు వివరించారు. మరిన్ని వివరాలకు కర్నూలు నగరంలోని మేడం కాంపౌండ్, ఎస్పీ స్క్వేర్, పార్క్ రోడ్డు కర్నూలు బ్రాంచ్ నందు సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సేల్స్ మేనేజర్ అంజి నాయక్ , అకౌంటెంట్ కిరణ్, రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన విగ్రహా ప్రతిష్ఠాపన కార్యక్రమం

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయం మండలం మాలపల్లి గ్రామంలో శుక్రవారం తాయమ్మవ్వ విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వైఎస్సార్సిపి జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయ కమిటీ పెద్దలు ప్రదీప్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సర్పంచ్ సీతారామిరెడ్డి, రాష్ట్ర వైఎస్సార్సిపి లీగల్ సెల్ నాయకులు గురురాజ రావు, గ్రామ పెద్దల సమక్షంలో ఆలయ అభివృద్ధికి రాంపురం రెడ్డి సోదరుల వంతుగా రూ. 50వేలు ప్రదీప్‌రెడ్డి ఆలయ కమిటీ పెద్దలకు అందజేశారు. వైస్ సర్పంచ్ బీరప్ప, ఈరన్న, నరసింహా, వీరేష్, భీమన్న,రామకృష్ణ,నాగన్న, తదితరులు పాల్గొన్నారు.


విరాళం అందజేస్తున్న ప్రదీప్‌రెడ్డి

# యూరియా పంపిణీ

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాల యం మండల కేంద్రం రైతు సేవ కేంద్రంలో శుక్రవారం యూరియాను ఎఈఓ తిరు మలరెడ్డి, సొసైటీ డైరెక్టర్ డిసి తిమ్మప్ప కలిసి యూరియాను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ,


విరాళం అందజేస్తున్న ప్రదీప్‌రెడ్డి

ప్రస్తుతం రెండు బ్యాగుల ప్రకారం అందించడం జరిగిందని, మరో రెండు రోజుల్లో మిగతా వారికి కూడ పంపిణీ చేస్తామని తెలిపారు. రైతులకు మాత్రం యూరియా కొరత ఉండదన్నారు. మంత్రాలయంలో యూరియా లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నట్లు రైతులు వాపోయారు. మార్కెట్లో యూరియా కొనుగోలు చేయాలంటే తలకు మించిన భారంగా మారుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేట్ డీలర్లు రేట్లు పెంచడంతో తమకు ఇబ్బందిగా మారుతుందన్నారు. ప్రైవేట్ డీలర్ వద్ద యూరియా కొనుగోలు చేయాలంటే, లింక్‌గా ఏదో ఒక ఎరువును ఖచ్చితంగా కొనుగోలు చేస్తేనే యూరియాను ఇవ్వడం జరుగుతుందని రైతులు ఆరోపిస్తున్నారు. వ్యవసాయ అధికారులు మాత్రం ఎరువులు కొరత లేదని, యూరియా కొరత లేదని చేబుతున్నారు. రైతులెవరు అపోహాలు చెందవద్దన్నారు. నాయకులు ఆశోక్ రెడ్డి, ఎంపిటీసీ వెంకటేష్, నరసింహులు, శివ, పేతురు, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత

**డోన్, మేజర్‌న్యూస్ః** మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పూర్తి సేవా సమితి సభ్యులు అన్నారు. పట్టణానికి చెందిన హుస్సేన్ పుట్టినరోజును పురస్కరించుకొని శుక్రవా రం హుస్సేన్ కుటుంబ సభ్యులు, స్పూర్తి సేవా సమి తి సభ్యులు కలిసి పట్టణ సమీపంలోని మహాత్మ జ్యోతిరావ్‌బాపులే గురుకుల పాఠశాలలో విద్యార్థి నీలతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్ర మంలో హుస్సేన్, కుటుంబ సభ్యులు, స్పూర్తి సేవా సమితి సభ్యులు స్పూర్తి మధు, భాస్కర్, వసంత్, ఫిజికల్ డైరెక్టర్ మోహన్‌గౌడ్, విద్యార్థి సంఘం నాయకులు తెలుగు విజయ్, రాజశేఖర్, పాతపేట వెంకటేష్, ఖయ్యూమ్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న సభ్యులు

# ఆర్థిక లబ్ధి కోసం చేపట్టిన కుందూనది వెడల్పు సీమకు మరణశాసనం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రజల అవసరాల కోసం కాకుండా ఇంకెవరో ఆర్థిక లబ్ధి కోసం చేపట్టిన కుందూనది వెడల్పు సీమకు మరణ శాసనం కాబోతున్నదని ఈ చర్య పర్యావరణ వినాశనానికి దారితీయడమే కాక కుందూనది మీద చట్టబద్ధంగా చిన్నకారు రైతులు స్వయంగా ఏర్పాటు చేసుకున్న లక్ష25వేల ఎకరాల ఎత్తిపోతల పథకాల సాగునీటికి విఘాతం కలగచేస్తున్నదని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కుందూనది సామర్థ్యం పెంపు కార్యక్రమంలో భాగంగా పూడిక తీసివేసే కార్యక్రమాన్ని గత ప్రభుత్వం చేపట్టి


బొజ్జా దశరథరామిరెడ్డి

అర్ధాంతరంగా ఆపేసిందని దాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉన్నట్లుగా ఉందన్నారు. ప్రజా వ్యతిరేక ప్రాజెక్టులకు కూడా సమాజ మద్దతు కూడగట్టడానికి తప్పుడు భావజాలాన్ని విస్తృతంగా ప్రచారం చేయడంలో ప్రభుత్వం తన చాకచక్యాన్ని ప్రదర్శిస్తోందేమోనని అనుమానాలను వ్యక్తం చేశారు. బచావత్ ట్రిబ్యునల్ రాష్ట్ర విభజన చట్టం కృష్ణా జలాలపై హక్కులు కల్పించిన ఎస్ఆర్‌బిసి, తెలుగుగంగ, గాలేరునగరి ప్రాజెక్టులకు నీటిని అందించడానికి కీలకమైన పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్, బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ల నిర్మాణాలు పూర్తి అయినప్పటికీ ఈ నిర్మాణాల కొనసాగింపుగా చేపట్టిన పైన పేర్కొన్న ప్రాజెక్టుల నిర్మాణాలు అసంపూర్తిగా ఉండడం లేదా నిర్వహణ లేకపోవడం వల్ల ప్రాజెక్టుల నిర్దేశిత ఆయకట్టుకు నీరు చేరడం లేదన్నారు. ప్రజల కోసం కాకుండా ఎవరి లబ్ధి కోసమో చేపట్టిన కుందూనది వెడల్పు లోతు చేసే కార్యక్రమం ప్రజల కోసమే అనే భావనను సమాజానికి కల్పించి వారి మద్దతును కూడగట్టడానికి ప్రభుత్వాలు ప్రదర్శిస్తున్నాయన్నారు. రాయలసీమలో నిర్మించిన ప్రాజెక్టుల ద్వారా ఆయకట్టుకు నీరు చేరేలాగా పాలకులపై ఒత్తిడి పెంచే దిశగా ఆలోచనాపరులు, మేధావులు, పర్యావరణ పరిరక్ష కులు కృషి చేయాలని బొజ్జా విజ్ఞప్తి చేశారు.

సూర్య

శనివారం | 09 ఆగస్టు 2025

## మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి స్వగృహంలో వరలక్ష్మీ వ్రతం



పూజలో పాల్గొన్న మంత్రి బి.సి దంపతులు

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** బనగానపల్లె పట్టణం లోని రాష్ట్ర రోడ్డు మరియు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సతీమణి శ్రావణమాస పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం వరలక్ష్మీ వ్రత వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. మంత్రి ఇంట్లో వివిధ పుష్పాలతో అలంకరించి ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపంలో అమ్మవారి ఉత్సవ విగ్రహాలను ప్రతిష్ఠించి మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి ఆయన సతీమణి బి.సి ఇందిరమ్మ దంపతులు శ్రీ వరలక్ష్మీ వ్రతంతో పాల్గొని శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూజలో పాల్గొన్న ముత్తయిదువులకు బి.సి ఇందిరమ్మ తాంబులాలు అందజేసి వారి ఆశీర్వచనం పొందారు. వ్రతం అనంతరం పెద్ద సంఖ్యలో విచ్చేసి పూజలో పాల్గొన్న వారికి మంత్రి దంపతులు అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేశారు.



పూజా కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

## రావమ్మా వరమహాలక్ష్మీ రావమ్మా..



శ్రీ లక్ష్మీ కుబేర హోమం చేస్తున్న దృశ్యం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్‌ :** శ్రావణ మాసంలో వచ్చే వరలక్ష్మీ వ్రతాలను మహిళలు ఇష్టపూర్వకంగా చేసుకుంటూ రావమ్మా వర మహా లక్ష్మీ అంటూ పాటలు పాడుకుంటూ భక్తితో అమ్మవారికి పూజలు చేస్తారు. వరలక్ష్మీ వ్రతం శుక్రవారం రావడంతో పట్టణంలోని శ్రీచంద్రశేఖర కాళికాంబ ఆలయంలో శ్రీకాళికాంబ మాతను ముగ్ధమనోహరంగా అలంకరించగా భక్తులకు దర్శనం ఇచ్చారు. మహిళలు పెద్ద ఎత్తున వరలక్ష్మీ వ్రతాలు ఆచరించారు. అలాగే శ్రీఘన మద్దిలేటి లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానంలో లక్ష్మీ కుబేర హోమం, వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. ఆలయ జీర్ణోద్ధరణ కార్యక్రమంకు ధనవస్తు రూపేణా ఎటువంటి ఆటంకాలు లేకుండా శ్రీమహాలక్ష్మీ దేవి అమ్మవారి కటాక్షం ఉండాలని కోరుకుంటూ ఆలయంలో తామర పూలతో హోమం నిర్వహించారు. అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం చేశారు. అమ్మవారిని పట్టువస్త్రాలతో పూలమాలలతో అలంకరించారు. 108 తామరపూలు, తేనెతో హోమం నిర్వహించారు. భక్తులచే సామూహిక వరలక్ష్మీ వ్రతాలు చేసిన అనంతరం ఒడిబియ్యం కార్యక్రమం నిర్వహించారు. మహిళలకు వాయనం ఇవ్వడం జరిగింది.





## అక్రమ మద్యం సరఫరా చేస్తున్న వ్యక్తి అరెస్టు



పట్టుబడిన మద్యం, కారును చూపుతున్న ఎక్సైజ్ పోలీసులు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్‌ :** అక్రమ మద్యం రవాణా చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సిఐ చంద్రహాస్ తెలిపారు. శుక్రవారం కారులో తెల్లని సంచుల్లో ఒక్కొ సంచిలో వంద బండిల్స్ ఉండి ఒక్కో బండిల్‌లో 100సాచెట్లు మొత్తం 10వేల సాచెట్లు అమృత్ సిల్వర్ కప్స్ రేర్ ఇండియన్ బ్రాండీ కర్ణాటక నుండి కర్నూలుకు తెచ్చి అమ్ముతుండగా పింజరి మిన్నెలా అనే వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిందితుడు కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల మద్యంతో పాటు స్పిరిట్‌తో నాటుసారాలో కలర్ కలిపి మద్యంగా విక్రయించేవాడని తెలిపారు. మిన్నెలా అక్రమ మద్యం తరలిస్తున్నాడని తమకు వచ్చిన సమాచారం మేరకు ఉల్వాల రోడ్డు వద్ద కాపు కాచి పట్టుకున్నట్లు తెలిపారు. నిందితుడి వద్ద నుండి 10లీటర్ల సారా, కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకుని, కారును సీజ్ చేసి అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు.

## వైభవంగా బోనాలతో ధన గంగమ్మవ్వకు పూజలు

**ఆస్పరి, మేజర్‌న్యూస్‌ :** మండల పరిధిలోని కల్లపరి గ్రామంలో వెలసిన ధన గంగమ్మవ్వకు వైభవంగా పరువు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, బోనాలు నిర్వహించారు. బాణసంచ పేలుస్తూ, డప్పు భాజభజంత్రీలతో సమీప గ్రామాలైన దొడగొండ, తొగలగల్లు, కైరుప్పల, తురువగల్లు గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి గొంగూర, రొట్టె అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కిష్టప్ప, గంగన్న, గోవిందు, ఓబులేష్, గిడ్డయ్య, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.





## శ్రీసరస్వతి శిశుమందిరంలో సామూహిక వరలక్ష్మీవ్రతం



**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** పట్టణంలోని శ్రీసరస్వతీ శిశుమందిర నందు శ్రావణమాసం పురస్కరించుకొని మూడవ శుక్రవారం సామూహిక వరలక్ష్మి వ్రతం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు శిశుమందిర ప్రధానాచార్యులు డి.రామాంజినేయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల చేత పురోహితులు ఫణిశర్మ ఆధ్వర్యంలో వరలక్ష్మి అమ్మవారికి వ్రత పూజలు గావించారు. అనంతరం 30మంది మహిళలకు కంకణాలు, గాజులు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రబంధకారిణీ సభ్యులు వై.పార్థసారథి, కృష్ణారెడ్డి, బాల,బాలికలు, మాతాజీలు, ఆచార్యులు పాల్గొన్నారు.

## పెట్టుబడి యాప్‌ల పేరుతో మోసాలు

**:- జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్‌ :** సైబర్ మోసగాళ్లు ఇటీవల కాలంలో అమాయక ప్రజల సొమ్మును దోచుకునేందుకు మార్కెట్ మాస్టర్, షేర్ బూస్టర్, కిక్ ప్రాఫిట్, స్టాక్ విజర్డ్ అనే పేర్లతో పెట్టుబడులు పెట్టాలని సోషల్ మీడియాలో యాప్‌లను పంపించి మోసాలకు పాల్పడుతున్నారని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శుక్రవారం తెలిపారు. జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని యాప్‌ల ద్వారా వందశాతం లాభం, రోజుకు 3నుండి 5శాతం వరకు రిటర్న్ వంటి వాగ్దానాలు, మొదట్లో చిన్న మొత్తాలపై లాభాలు చూపించి నమ్మకం కల్పించడం, ఆపై పెద్దమొత్తాలు డిపాజిట్ చేయమని ఒత్తిడి చేయడం దానికి ఆశపడ్డ ప్రజలు మోసపోతున్నారన్నారు. వీటిపట్ల జాగ్రత్తగా ఉండకపోతే సొమ్మంతా లూటీ అవుతుందని ఆయన తెలిపారు. మోసగాళ్లు విదేశీ నంబర్లు, ఫేక్ కెవైసి డాక్యుమెంట్లు ఉపయోగించడం, బాధితుల బ్యాంకుల్లో నుండి డబ్బులు కాజేయడం వంటివి జరుగుతున్నాయన్నారు. ఇటీవల కాలంలో కర్నూలుకు చెందిన ఓ మహిళ హగ్ అనే యాప్ ద్వారా రూ.90వేలు పెట్టుబడి పెట్టి మోసపోయిందన్నారు. అదేవిధంగా మరో మహిళ షేర్ బూస్టర్ అనే యాప్ ద్వారా రూ. 1లక్ష80వేలు పెట్టి మోసపోయారని తెలిపారు. వెంటనే ఆ యాప్‌లు మూతబడడంతో మోసపోయామని తెలుసుకున్న బాధితులు పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు. మోసపోయిన వారు ఎవరైనా ఉంటే సైబర్‌క్రైం నెం. 1930కి ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు.

## కొలిచే వారికి వరములిచ్చే తల్లి వరలక్ష్మీ దేవి

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ :** శ్రీ మహా విష్ణువు భార్య అయిన లక్ష్మీదేవి శ్రావణమాసంలో శుక్రవారం తనను కొలిచే వారందరికి కోరిన వరములిచ్చే తల్లిగా వరమహాలక్ష్మిగా పిలవబడిందని ప్రధాన అర్చకులు మాళిగి హనుమేష్ ఆచార్యులు అన్నారు. నగరంలోని అతి ప్రాచీనమైన శతాబ్ది బ్రహ్మోత్సవాలు జరిగిన మెయిన్‌బజార్, పేట శ్రీ రామాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు వైభవంగా జరిగాయి. శ్రావణమాసం శుక్రవారం కావడంతో సాయంకాలం 6గంటలకు పాత నగరంలోని శ్రీ రాములవారి దేవాలయంలో మాతృమూర్తులందరు కలిసి వరలక్ష్మి వ్రతాన్ని సామూహికంగా చేశారు. సామూహిక కుంకుమార్చన, వరలక్ష్మి వ్రతం, సహస్ర కుంకుమార్చన, మహామంగళారతి, ప్రసాద వితరణ జరిగాయి. ఈ కార్యక్రమంలో జాహ్నవి, జ్యోతి, వసుధ, మహిళా మాధ్వ మండలి సభ్యులు పాల్గొన్నారు.

## ధర్మకర్తల మండలి నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్‌ :** మండలంలోని కాల్వ బుగ్గ గ్రామం నందు వెలసిన శ్రీ బుగ్గ రామేశ్వర స్వామి దేవస్థానకు విజయవాడ దేవాదాయ శాఖ కమీషనర్ నోటీస్ ఇన్ ఆర్.సి నెం. డి1/సిఒఈ-14021(31)/3/2025, తేదీ 7-8-2025ప్రకారం నూతన ధర్మకర్తల మండలి సభ్యుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి టి మద్దిలేటి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. నూతన ధర్మకర్తల మండలి నియామకమునకు 20రోజులలోపు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చని దరఖాస్తులను కర్నూలు దేవాదాయ శాఖ కమీషనర్ వారికి అందచేయాలని కోరారు.

## మహానందిలో హర్ ఘర్ తిరంగా



ఆశ్రమ పాఠశాలలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమ నిర్వహిస్తున్న దృశ్యం

**మహానంది , మేజర్‌న్యూస్‌ :** మహానంది గ్రామంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో మండల అధికారులు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని 8 రోజుల పాటు మండలంలో జరుపుకునే ఈ కార్యక్రమాన్ని తహశీల్దార్ రమాదేవి, ఎంపీడీవో మహమ్మద్ దౌలా, ఈవోఆర్డీ నాగేంద్రుడులు శుక్రవారం ప్రారంభించారు. విద్యార్థులచే ప్లకార్డులు చేతబూని నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ స్వాతంత్ర్య దినోత్సవంపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమాలను మండలంలో నిర్వహించబడతాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కామేశ్వరరెడ్డి, కార్యదర్శి భాస్కర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యాలు, సిబ్బంది పాల్గొన్నారు.

## నరసింహ స్వామి ఆలయంలో లక్ష్మీ కుబేర హోమం



హోమం నిర్వహిస్తున్న దృశ్యం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్‌ :** నంద్యాల పట్టణం తెలుగుపేటలోని శ్రీ గణ మద్దిలేటి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో లక్ష్మీ కుబేర హోమం మరియు వరలక్ష్మీ వ్రతం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా లక్ష్మీదేవి అమ్మవారికి ఆలయ అర్చకులు పంచామృతాభిషేకాలు, నూతన వస్త్రాలు, పూలమాలలతో విశేషంగా అలంకరించారు. 108 తామర పూలతో మరియు తేనెతో లక్ష్మీ కుబేర హోమం నిర్వహించారు. భక్తులకు సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహించి అమ్మవారికి ఒడిబియ్యం కార్యక్రమం నిర్వహించి మహిళలకు వాయనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారీగా మహిళా భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

సూర్య www.suryaa.com



# ఇరువురి జీవితాల్లో వెలుగులు నింపిన లక్ష్మీనారాయణ



ఇరువురి జీవితాల్లో వెలుగులు నింపిన మృతుడు లక్ష్మీనారాయణ



నేత్రాలను దానం చేస్తున్న కుటుంబీకులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**రెడ్‌క్రాస్ జిల్లా మాజీ వైస్ చైర్మన్, సెవెన్ హిల్స్ ఆసుపత్రి ఎండి కాత్యాయని మెడికల్స్ గ్రూప్ అధినేత మారుతికుమార్ తండ్రి రెంటాల లక్ష్మీనారాయణ ఆకస్మికంగా చనిపోవడంతో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నేత్రములు సేకరించడం జరిగిందని రెడ్‌క్రాస్ ఆర్గాన్ డొనేషన్ మోటివేషన్ కో ఆర్డినేటర్ ఆనంద్ తెలిపారు. మారుతిటౌన్‌షిప్‌లోని తన నివాసంలో లక్ష్మీనారాయణ గురువారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందడంతో మారుతికుమార్ రెడ్‌క్రాస్ మాజీ చైర్మన్ దస్తగిరి దృష్టికి తేవడంతో కర్నూలు లోని రెడ్‌క్రాస్ ఐ బ్యాంకు బృందానికి తెలుపగా శుక్రవారం ఉదయం లక్ష్మీనారాయణ నేత్రాలను సేకరించడం జరిగిందన్నారు. గత సంవత్సరం ఆగస్టు 25వ తేదీ మారుకుమార్ తల్లి శ్యామలమ్మ నేత్రదానంతో నంద్యాల పట్టణంలో ఈ ప్రక్రియను మొదలు పెట్టడం జరిగిందన్నారు. దాదాపు 38మందికి పైగా నేత్రదానానికి ముందుకు రాగా వారి ఆరోగ్య రీత్యా ఇప్పటి వరకు 20మంది ద్వారా నేత్రాలు సేకరించి 40మందికి వెలుగును ప్రసాదించడం జరిగిందన్నారు. మారుతి కుమార్ మాట్లాడుతూ మా అమ్మ, నాన్నల నేత్రములు సజీవంగా ఉండి ఇంకా సమాజాన్ని చూడాలని ఆలోచనతో నేత్రదనం చేయడం జరిగిందన్నారు.

# కోదండ రామాలయ దేవాలయానికి భూమి పూజ



ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న బిజెపి నాయకులు

**ఆదోని, మేజర్ న్యూస్ :** ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డు అమరావతి నగర్ కాలనీలో నూతనంగా నిర్మించతలపెట్టిన కోదండ రామాలయానికి బిజెపి నాయకులు వెల్లాల మధుసూదన్ శర్మ భూమి పూజ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ, అమరావతి నగర్‌లో దాదాపు 400 కుటుం బాలు నివాసం ఉంటున్నారని, ఈ ప్రాంతంలో ఏటువంటి దేవాలయం లేక ఇబ్బందులు పడుతున్నారు. శుభ కార్యాములు చేసుకోవాలన్న, పండుగల సమయంలో దేవ దర్శనానికి వెళ్లాలంటే చాలా దూరం వెళ్లాల్సి వస్తుందన్నారు. మా వార్డు ప్రజలందరి నిర్ణయం మేరకు రామాలయం నిర్మాణం చేసుకోవడం వలన భూమి పూజ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఉమ్మి సలీం, టీడీపీ అమరావతి వార్డు ఇంచార్జీ మహమ్మద్ బాషా, బిజెపి నాయకులు సౌత్ జోన్ మండల అధ్యక్షుడు మహబూబ్ బాషా, ఆదోని బిజెపి సెంట్రల్ మండల అధ్యక్షుడు నాగార్జున, ప్రధాన కార్యదర్శి కిరణ్, కాలనీ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు. అనంతరం వెల్లాల మధుసూదన్ శర్మ చేతులమీదుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# చెరువులకు నీళ్లు వచ్చే పైపులను పగలగొడితే కఠిన చర్యలు



**పత్తికొండ, మేజర్ న్యూస్ :** పత్తికొండ నియోజకవర్గం పరిధిలోని 68 చెరువులకు సంబంధించిన పైపులైన్ కానీ, వాల్స్ కాని గ్రామాల్లోని ప్రజలు పైపులు పగులగొట్టిన ఒక వాల్ నుండి మరోక వాల్ మార్చిన ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే కెఈ శ్యాం కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గ పరిధిలోని చెరువులకు నీళ్లు వచ్చే పైపులైన్‌కు ఏటువంటి నష్టం వాటిల్లకుండా రైతులు చూసుకోవాలన్నారు. మన గ్రామాలకు సంబంధించిన చెరువుల్లో నీళ్లు ఉంటే పశువులకు, సాగు తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయన్నారు. దీంతోపాటు భూగర్భ జలాలు పెరుగుతాయని, సాగునీరు, తాగునీరుకు ఇబ్బందులు ఉండవన్నారు. కావున 68 చెరువులకు సంబంధించిన పైపులకు వాల్స్‌కుగాని ఏటువంటి నష్టం వాటిల్లకూడదన్నారు. నష్టం వాటిల్లితే వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. కావున ప్రజలందరూ బాధ్యతాయుతంగా ఉండాలని కోరారు.

# అసాంఘిక కార్యక్రమాలపై నిఘా – సిఐ



**ఆస్పరి, మేజర్ న్యూస్ :** ఆస్పరి పోలీస్‌స్టేషన్ సిఐగా కర్నూలులో పనిచేస్తున్నన గంగాధర్ నూతన సిఐగా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం పనిచేస్తున్న సిఐ మస్తాన్ వలి కర్నూలుకు బదిలీ అయ్యారు. అనంతరం సిఐ గంగాధర్ మాట్లాడుతూ, గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# రాష్ట్రస్థాయి జంప్ రోప్ పోటీలకు ఎంపికైన శాంతినికేతన్ స్కూల్ విద్యార్థులు



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని క్రాంతి నగర్ లో ఉన్న శ్రీ శాంతినికేతన్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి జంప్ రోప్ పోటీలకు ఎంపికైనట్టు శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ సుధాకర్ తెలిపారు. నంద్యాల బాలాజీ కాంప్లెక్స్ లోని శ్రీసంకల్ప్ విద్యాసంస్థ లో ఈనెల 5వ తేదీన నిర్వహించిన జిల్లా స్థాయి జంప్ రోప్ పోటీల లో నంద్యాల క్రాంతి నగర్ కు చెందిన శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల విద్యార్థులు వై. విష్ణువర్ధన్ రెడ్డి, ఎం. రమేష్ నాయక్, జి .సుధీర్ ,యస్. వలి ,బి .అఖిలేష్ కుమార్ నాయక్, ఎం. లోకేష్ నాయక్ ,కే .ఓబులేసు, ఎం .సుకుమార్ ,ఎస్. మా భాష ,పి .యశ్వంత్ నాయక్, ఏ .గురు తరుణ్, బి. కౌశిక్ రెడ్డి లు అత్యంత ప్రతిభ కనబరచి ఈనెల 16, 17 తేదీలలో నెల్లూరు జిల్లా కావలిలో నిర్వహింపబడే రాష్ట్రస్థాయి జంప్ రోప్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కాబడిన విద్యార్థులకు శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ సుధాకర్ పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ సుధాకర్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి పోటీలకు విద్యార్థులను సన్నద్ధం చేయడానికి తాము ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటామని తెలియజేశారు. విద్యార్థులు వివిధ పోటీల యందు పాల్గొని ఇలాంటి రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి ,అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై తమ భవిష్యత్తు ఉద్యోగ అన్వేషణకు బంగారు బాటలు వేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉత్తమ శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు జానీ , శ్రీలేఖ , మధు, సతీష్ లను పాఠశాల చైర్మన్ సుధా కర్ అభినందించారు. విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్లతో సామాన్యుల నడ్డి విరుగుతుంది : జేఏసీ




మాట్లాడుతున్న జేఏసీ కన్వీనర్ బీరువాల భాష

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం సామాన్యుల నడ్డి విరిచేందుకే స్మార్ట్ మీటర్లకు అనుమతి ఇస్తోందని ఆళ్లగడ్డ జేఏసీ కన్వీనర్ బీరువాల భాషా పేర్కొన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలోని జేఏసీ కార్యాలయంలో శుక్రవారం ప్రజా సంఘాలు, కుల సంఘాలు, హక్కుల సంఘాల నేతలతో స్మార్ట్ మీటర్ల పై వారు చర్చించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ దేశంలో ఆదాని, అంబానీ కుటుంబాలకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సేవలు చేస్తున్నాయి తప్ప సామాన్యుల గోడు పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు. స్మార్ట్ మీటర్ల వాడకంతో విద్యుత్ బిల్లులు కట్టలేని పరిస్థితిలో సామాన్యుడు ఉన్నాంని అన్నారు. స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకోకపోతే రానున్న రోజుల్లో సామాన్యులు బతకలేని పరిస్థితి ఏర్పడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదానీ అంబానీల సేవలే కాక సామాన్యుల ఆర్థిక స్థితిగతులపై కూడా దృష్టి సారించి స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తాళ్ల శ్రీనివాసులు, లాయర్ గౌస్, హ్యూమన్ రైట్స్ పెద్దన్న, ఓబన్న, లాయర్ వలి, నూర్ భాష సంఘం నాయకులు దూదేకుల దస్తగిరి, జేఏసీ నాయకులు బైజన్, నూర్ భాష తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల బాలుడికి అరుదైన క్లోమ సమస్య

## – ఫ్రేస్ ప్రొసీజర్‌తో సమస్య తగ్గించిన కిమ్స్ వైద్యులు




కోలుకున్న బాలుడు రితిక్‌తో కలిసి వివరాలు వెల్లడిస్తున్న వైద్యులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** పిల్లల్లో చాలా అరుదుగా కనిపించే సమస్య క్రానిక్ కాల్సిఫిక్ పాంక్రియాటైటిస్. అంటే దీర్ఘకాలం పాటు క్లోమంలో రాళ్లు ఏర్పడడం. ఇది దక్షిణ భారతదేశంలో ప్రతి లక్ష మంది పిల్లల్లో 126మందికి మాత్రమే అంటే 0.126శాతం మందికి వస్తుంది. ఇలాంటి అరుదైన సమస్యతో బాధపడుతున్న రితిక్ అనే పదేళ్ల బాలుడికి కర్నూలు కిమ్స్ ఆసుపత్రి వైద్య నిపుణులు ఫ్రేస్ ప్రొసీజర్ అనే శస్త్ర చికిత్స చేసి సమస్యను పరిష్కరించారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆసుపత్రికి చెందిన కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డా. ఎస్.జె జానకిరామ్, పీడియాట్రిక్ సర్జన్ డా.ఎం శ్రీకాంత్ బాబులు శుక్రవారం మీడియాకు తెలిపారు. ఇద్దరం కలిసి ముందుగా బాలుడి పాంక్రియాస్‌ను తెరిచి అందులో ఉన్న రాళ్లు అన్నీ తొలగించి వాటితో పాటు కొంత కణజాలాన్ని(టిష్యూ)కూడా తీసేయాల్సి వచ్చిందన్నారు. రాళ్లు ఏర్పడడంతో పైప్ బాగా ఉబ్బి ఉందని, ఆ రాల్లను తొలగించిన తర్వాత అది సాధారణ స్థితికి చేరుకుందన్నారు. కొంత చిన్న పేగును కూడా అలాగే కత్తిరించి తర్వాత ఈ రెండింటినీ కలిపి కుట్లు వేశామన్నారు. ఈ విషయాలన్ని బాలుడి తల్లిదండ్రులకు తెలిపి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించినట్లు తెలిపారు. అయితే ఇప్పుడు కర్నూలు కిమ్స్ ఆసుపత్రిలో కూడా అన్ని విభాగాల నిపుణులు, అత్యాధునిక సదుపాయాలు ఉండడంతో రాయలసీమ వాసులకు అనుకూలంగా ఉందన్నారు.

# తనిష్క్‌లో డైమండ్ ఆభరణాల ఎగ్జిబిషన్ అండ్ సేల్



జ్యోతి ప్రజ్వళనలో పాల్గొన్న తనిష్క్ యాజమాన్యం, సిబ్బంది

**కర్నూలు జడ్‌పి, మేజర్‌న్యూస్ :** నగరంలోని తనిష్క్ స్టోర్స్ నందు ఈ నెల 8, 9, 10వ తేదీల్లో డైమండ్స్ ఆభరణాల ఎగ్జిబిషన్ మరియు సేల్ ప్రారంభించినట్లు బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్ తెలిపారు. శుక్రవారం నగరంలోని తనిష్క్ షోరూం నందు వరలక్ష్మి వ్రతం సందర్భంగా సిబ్బందితో కలిసి వారు పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ భారతదేశంలో 450కు పైగా తమ స్టోర్స్ నుండి ఎంపిక చేసి సేకరించిన అద్భుతమైన డైమండ్స్ ఆభరణాలను కర్నూలు నందు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ మరియు సేల్స్‌ను వినియోగదారులు తమ విలువైన సమయాన్ని కేటాయించి తనకు నచ్చినది కొనుగోలు చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. తనిష్క్ స్టోర్‌లో వరలక్ష్మి వ్రతం పురస్కరించుకుని ప్రత్యేకమైన ఆఫర్లు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తనిష్క్ కస్టమర్లు, యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** నగరంలోని నేడు అన్ని విద్యుత్ సబ స్టేషన్‌లలో మరమత్తులు చేపడుతుండడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఏపిఎస్‌పిడిసిఎల్ ఏడిఈ నాగ ప్రసాద్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. నేడు రెండో శనివారం కావడంతో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరాలు అంతరాయం ఉంటుందని కావున ప్రజలందరు సహకరించాలన్నారు.

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**జులై 21 - జులై 27**

- భారత్-బ్రిటన్ మధ్య చారిత్రాత్మక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) కుదిరింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల బ్రిటన్ పర్యటనలో భాగంగా ఆ దేశ ప్రధాని కీర్ స్టార్మర్‌తో లండన్‌లో జరిపిన చర్చల నేపథ్యంలో ఈ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చోటుచేసుకున్నది. ఈ ఒప్పందంపై కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్, బ్రిటన్ వ్యాపార-వాణిజ్య శాఖ మంత్రి జోనాథన్ రెనాల్డ్స్ సంతకాలు చేశారు. యూరోపియన్ యూనియన్ (ఈయూ) నుంచి వైదొలగిన తర్వాత ఏ దేశంతోనైనా బ్రిటన్ చేసుకున్న ఒప్పందాల్లో ఇదే అతి పెద్దది. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బ్రిటన్ రాజు కింగ్ చార్లెస్-3తో కూడా భేటీ అయ్యారు.
- థాయ్‌లాండ్, కంబోడియా సరిహద్దులలో ఇరు దేశాలకు చెందిన సైనికుల మధ్య భీకర ఘర్షణలు చెలరేగాయి. ఈ ఘర్షణల్లో 16 మంది మరణించారు. థాయ్‌ల్యాండ్, కంబోడియా సరిహద్దు వద్ద ఉన్న తామోన్ థోమ్, తా క్రబే ఆలయాల వద్ద భీకర పోరాటం జరుగుతోంది. సరిహద్దుల్లో ఉన్న శివాలయాలపై థాయ్‌ల్యాండ్‌కు చెందిన ఎఫ్-16 యుద్ధ విమానాలు బాంబు దాడి చేసినట్లు కంబోడియా రక్షణ శాఖ తెలిపింది.
- యుద్ధంతో తల్లడిల్లుతున్న గాజాలో ఆకలితో 100 మందికి పైగా ప్రజలు వీరిలో అధికంగా పిల్లలు మరణించినట్లు ఐక్యరాజ్యసమితికి చెందిన రిలీఫ్ అండ్ వర్క్స ఏజెన్సీ(యూఎన్ ఆర్‌డబ్ల్యూ) తెలిపింది.
- గూగుల్, మైక్రోసాఫ్ట్ కంపెనీలు ఇండియన్ టెకీలను తీసుకోవడం ఆపేయాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు.
- వాతావరణ మార్పుల వల్ల పర్యావరణం దెబ్బ తినకుండా కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వాలపైనే ఉందని అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసీజే) స్పష్టం చేసింది.
- భారత్, పాకిస్థాన్ మధ్య మే నెలలో జరిగిన దాడుల సందర్భంగా 5 యుద్ధ విమానాలు కూలిపోయాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు.
- మాల్దీవుల స్వాతంత్ర్య వేడుకల్లో భారత్ ప్రధాని మోదీ పాల్గొన్నారు.

## రాష్ట్రీయం

**జులై 21 - జులై 27**

- ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మాజీ కేంద్ర మంత్రి, టీడీపీ సీనియర్ నేత అశోక్ గజపతి రాజు గోవా గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు.
- డ్రోన్ ద్వారా ప్రిసిషెన్ గైడెడ్ మిస్సైల్‌ను డీఆర్డీవో ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్ జిల్లాలో ఉన్న నేషనల్ ఓపెన్ ఏరియా రేంజ్‌లో పరీక్షించింది.
- కాకతీయ సామ్రాజ్యాన్ని పాలించిన రుద్రమ దేవిని ప్రస్తావిస్తూ తమిళనాడులోని చిదంబరంలో గల నటరాజ ఆలయంలోఓ శిలాశాసనం వెలుగు చూసింది.
- ఏపీ, తెలంగాణలో నియోజకవర్గాల పునర్విభజనపై దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ సుప్రీంకోర్టు తుది ఉత్తర్వులు జారీ చేసింది. రాజ్యాంగంలోని 170(3) అధికరణం ప్రకారం ఏపీ విభజన చట్టంలోని సెక్షన్ 26కు పరిమితి ఉందని, 2026లో జనగణన లెక్కల తర్వాతే డీలిమిటేషన్ నిర్వహిస్తామని చట్టంలో స్పష్టంగా చెప్పారని పేర్కొంది.
- స్వదేశీ సెమీకండక్టర్ చిప్ అభివృద్ధి చేయడం ద్వారా ఉస్మానియా యూనివర్సిటీ రికార్డు సృష్టించింది.
- రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ (డీఈఈటీ) యాప్‌ను ప్రవేశపెట్టింది

## జాతీయం

**జులై 21 - జులై 27**

- ప్రధాని నరేంద్ర మోదీ భారత దేశానికి వరుసగా సుదీర్ఘ కాలం పనిచేసిన రెండో ప్రధానిగా రికార్డు సృష్టించారు. జులై 25 నాటికి మోదీ 4,078 రోజులు పదవీ కాలం పూర్తి చేసుకున్నారు. నిరంతరాయంగా దీర్ఘకాలం పనిచేసిన కాంగ్రెసేతర ప్రధానిగా ఆయన రికార్డు సాధించారు. అంతకు ముందు మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 4,077 రోజులు నిరంతరాయంగా పదవిలో ఉన్నారు. నిరంతరాయ పాలన రికార్డు మన మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉంది. 1947 ఆగస్టు 15 నుంచి ఆయన మరణించే 1964 మే 27 వరకు 6,130 రోజుల పాటు నెహ్రూ నిరంతరాయంగా ప్రధాన మంత్రిగా ఉన్నారు.
- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి ప్రపంచంలోనే అత్యంత విశ్వసనీయ నేతగా గుర్తింపు లభించింది.
- అంతరిక్షంలో ఉన్న ఉపగ్రహాల సంఖ్యను భారత్ రాబోయే రోజుల్లో మూడురెట్లు పెంచుతుందని ఇస్రో చైర్మన్ వీ నారాయణన్ తెలిపారు.
- మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను కేంద్ర ప్రభుత్వం మరో ఆరు నెలలు పొడిగించింది. ఆగస్టు 13 నుంచి ఇది అమల్లోకి వస్తుంది.







- ఉప రాష్ట్రపతి జగ దీప్ ధన్‌ఖడ్ అనా రోగ్య కారణాలతో తన పదవికి రాజీనామా చేశారు.
- వివాహేతర సంబం ధాల్లో భారత్ ప్రపంచ ర్యాంకింగ్స్‌లో ఆరో స్థానంలో నిలిచిందని గ్లోబల్ డేటింగ్ ప్లాట్‌ఫామ్ అష్లే మాడిసన్ నివేదిక వెల్లడించింది.
- ఐఆర్‌డీఏఐ ఛైర్‌పర్సన్‌గా మాజీ ఐఏఎస్ అధికారి, ఆర్థిక శాఖ మాజీ కార్యదర్శి అజయ్ సేథ్‌ను నియమించారు.
- జస్టిస్ వర్మ కేసులో విచారణ నుంచి తప్పుకుంటున్నట్లు సీజేఐ బీఆర్ గవాయ్ తెలిపారు.
- శక్తిమంతమైన పాస్‌పోర్టుల జాబితాలో భారత్ ర్యాంక్. మెరుగుపడింది. 59 దేశాలకు భారత పౌరులకు వీసా ఫ్రీ ఎంట్రీ లభిస్తోంది.
- భారత వైమానిక దళం(ఐఏఎఫ్) చరిత్రలో 62 సంవత్సరాల సుదీర్ఘ సేవలందించిన ఫైటర్ జెట్ మిగ్-21 రిటైర్ కాబోతున్నది. మిగ్ స్థానంలో తేజస్ జెట్లు చేరనున్నాయి.
- యూజీసీ, ఏఐసీటీఈ, ఎన్‌సీటీఈ తదితర సంస్థలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకొస్తూ ఒక సరికొత్త ఏకీకృత ఉన్నత విద్యా నియంత్రణ సంస్థను ఏర్పాటు చేస్తున్నారు.
- బీహార్ ఓటర్ జాబితా నుంచి 52 లక్షల మందికి పైగా పేర్లను తొలగించినట్టు ఎన్నికల కమిషన్ (ఈసీ) తెలిపింది.
- రాష్ట్రాల శాసనసభలు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు, రాష్ట్రపతి నిర్దిష్ట గడువులోగా తమ నిర్ణయం చెప్పాలని కోర్టులు ఆదేశించవచ్చా? అన్న విషయంలో స్పష్టత ఇవ్వాలని సూచిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు 'సుప్రీం'కోర్టు నోటీసులు జారీచేసింది.
- కేరళ మాజీ సీఎం, సీపీఎం సీనియర్ నేత వీఎస్ అచ్యుతానందన్(101) కన్నుమూశారు.
- కాలానుగుణంగా మారుతున్న యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో భారత ఆర్మీలో 'రుద్ర'అనే శక్తిమంతమైన దళం ఏర్పాటైంది. ఇందులో పదాతి దళం, యుద్ధ వాహనాలు, సాయుధ యూనిట్లు, డ్రోన్లు, ఫిరంగి దళం, ప్రత్యేక శిక్షణ పొందిన సైనికులు. విభిన్న రకమైన దళాలు ఒక గ్రూప్‌గా ఉంటాయి.
- భారతీయ సైనికుల కుటుంబాలకు న్యాయ వివాదాల్లో సాయం కోసం కేంద్రం కొత్తగా 'నల్సా వీర్ పరివార్ సహాయతా యోజన'ను తీసుకువచ్చింది

# విద్య, ఉద్యోగ సమాచారం




**నీట్ యూజీ 2025 కౌన్సెలింగ్ రిజిస్ట్రేషన్**

దేశ వ్యాప్తంగా ఉన్న మెడికల్ కాలేజీల్లో ఎంబీబీఎస్, బీడీస్ కోర్సుల్లో ప్రవేశాలకు నీట్ యూజీ 2025 కౌన్సెలింగ్ రిజిస్ట్రేషన్‌లను మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ (ఎంసీసీ) ప్రారంభించింది. నీట్ యూజీలో సాధించిన ర్యాంకుల ఆధారంగా ఆల్ ఇండియా, డీమ్డ్, సెంట్రల్, స్టేట్ కోటా సీట్లు ఈ కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేస్తారు. తొలి రౌండ్ కౌన్సెలింగ్ ప్రక్రియ ఆల్ ఇండియా కోటా/డీమ్డ్/కేంద్ర విశ్వవిద్యాలయాల్లో జులై 30వ తేదీ వరకు కొనసాగనుంది. నీట్ యూజీ 2025లో అర్హత సాధించిన విద్యార్థులు మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ అధికారిక వెబ్‌సైట్‌లో కౌన్సెలింగ్ కోసం రిజిస్టర్ చేసుకోవచ్చు.

ఈ ఏడాది నీట్ యూజీ పరీక్షకు దేశ వ్యాప్తంగా మొత్తం 22.09 లక్షల మంది విద్యార్థులు హాజరు కాగా ఇందులో 12.36లక్షల మంది అర్హత సాధించారు. ఆల్ ఇండియా కౌన్సెలింగ్‌లో మొత్తం 1.3 లక్షల మెడికల్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇందులో సీట్లు దక్కించుకోవాలంటే తప్పనిసరిగా MCC వెబ్‌సైట్‌లో నీట్ యూజీ కౌన్సెలింగ్ రిజిస్ట్రేషన్ చేసుకోవల్సి ఉంటుంది.

**తొలి విడత కౌన్సెలింగ్..**

తొలి విడత కౌన్సెలింగ్‌కు అభ్యర్థులు జులై 21 నుంచి జులై 28వ తేదీ మధ్యాహ్నం 12గంటల వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.

- ❖ ఫీజు చెల్లింపులకు జులై 28 మధ్యాహ్నం 3గంటల వరకు అవకాశం ఉంటుంది.
- ❖ వెబ్ ఐచ్ఛికాలను ఎంపిక చేసుకొనేందుకు జులై 28వ తేదీ రాత్రి 11.55గంటల వరకు అవకాశం ఉంటుంది.
- ❖ ఛాయిస్ లాకింగ్ జులై 28న సాయంత్రం 4 గంటలకు మొదలై అదేరోజు రాత్రి 11.55 గంటలతో ముగుస్తుంది.



- ❖ సీట్ల కేటాయింపు ప్రక్రియ జులై 29న ప్రారంభమై జులై 30తో ముగుస్తుంది.
- ❖ తొలిరౌండ్ కౌన్సెలింగ్ ఫలితాలు జులై 31న విడుదల తొలి రౌండ్‌లో సీట్లు పొందిన విద్యార్థులు ఆగస్టు 1 నుంచి 6వ తేదీలోగా రిపోర్టు చేయాల్సి ఉంటుంది.
- ❖ ఆగస్టు 7, 8 తేదీల్లో జాయిన్ అయిన అభ్యర్థుల డేటాను ఎంసీసీ వెరిఫికేషన్ చేస్తుంది.

**రెండో విడత కౌన్సెలింగ్..**

- ❖ ఆగస్టు 9 నుంచి 11 వరకు రెండో విడత రిజిస్ట్రేషన్లు
- ❖ ఆగస్టు 12 నుంచి 18 వరకు ఫీజు చెల్లింపులు
- ❖ ఆగస్టు 13 నుంచి 18 వరకు ఛాయిస్ ఫిల్లింగ్
- ❖ ఆగస్టు 21 సీట్ల కేటాయింపు ఫలితాలు
- ❖ ఆగస్టు 22 నుంచి 29 వరకు రిపోర్టింగ్
- ❖ ఆగస్టు 30 నుంచి సెప్టెంబర్ 1 వరకు ప్రవేశాలు పొందిన విద్యార్థుల డేటా వెరిఫికేషన్

**మూడో రౌండ్ కౌన్సెలింగ్..**

- ❖ సెప్టెంబర్ 2న రిజిస్ట్రేషన్లు
- ❖ సెప్టెంబర్ 3 నుంచి 8 వరకు ఫీజు చెల్లింపులు
- ❖ సెప్టెంబర్ 4 నుంచి 8 వరకు ఛాయిస్ ఫిల్లింగ్
- ❖ సెప్టెంబర్ 11 సీట్ల కేటాయంపు ఫలితాలు
- ❖ సెప్టెంబర్ 12 నుంచి 18 వరకు రిపోర్టింగ్
- ❖ సెప్టెంబర్ 19 నుంచి 21 వరకు విద్యార్థుల డేటా వెరిఫికేషన్

**తెలంగాణ CPGET -2025**

తెలంగాణ రాష్ట్రంలో పీజీ కోర్సుల్లో సీట్ల భర్తీకి నిర్వహించనున్న ఉమ్మడి పీజీ ప్రవేశ పరీక్ష (సీపీగెట్) 2025 నోటిఫికేషన్ విడుదలైంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పీజీ కాలేజీల్లో ఎంఏ, ఎంఎస్సీ, ఎంఈడీ, ఎంపీఈడీ, ఎంకామ్ వంటి పలు కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో టీఎస్ సీపీజీఈటీ నోటిఫికేషన్ విడుదల చేశారు. తెలం గాణ రాష్ట్రంలోని ఉస్మానియా యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీ, శాతవాహన యూనివర్సిటీ, తెలంగాణ యూనివర్సిటీ, మహాత్మాగాంధీ యూనివర్సిటీ, పాల మూరు యూనివర్సిటీ, మహిళా యూనివర్సిటీ, జేఎన్‌టీయూ హైదరాబాద్ పరిధిలోని పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు సీపీగెట్ 2025 ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నారు.

అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు జూన్ 18వ తేదీ నుంచి జులై 17వ తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. టీజీ సీపీగెట్ 2025 పరీక్షను ఆగస్టు మొదటి వారంలో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ నిర్వహించనున్నారు. ఈసారి పీజీ కోర్సులు, 5 ఏళ్ల ఇంటిగ్రేటెడ్ పీజీ, పీజీ డిప్లొమా వంటి కోర్సుల్లో సీట్లను ఈ సీపీగెట్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ ద్వారా ప్రవేశాలు కల్పించనున్నారు. నేషనల్ ఇంటిగ్రేషన్ కోటా కింద 20 శాతం ఈ పీజీ కోర్సుల్లో ఇతర రాష్ట్రాల విద్యార్థులు సీట్లు పొందొచ్చు.

**విద్యార్హతలు:**

పీజీ కోర్సులకు దరఖాస్తు చేసుకోవాలనుకునే విద్యార్థులు డిగ్రీ కోర్సులో కనీసం 40 శాతం మార్కులు సాధించి ఉండాలి. బీఎడ్ లేదా బీపీఎడ్ కోర్సులకు డిగ్రీలో 55 శాతం మార్కులు.. ఇంటిగ్రేటెడ్ కోర్సులకు 10+2 లేదా ఇంటర్మీడియట్‌లో 50 శాతం మార్కులు వచ్చి ఉండాలి. ప్రవేశ పరీక్ష, రిజర్వేషన్ రూల్ ఆధారంగా ఆయా కోర్సుల్లో సీట్లు కేటాయిస్తారు. ఇక దరఖాస్తు ఫీజుగా ఒక సబ్జెక్టుకు ఓసీ, బీసీ విద్యార్థులు రూ.800, ఎస్సీ, ఎస్టీ, పీహెచ్ విద్యార్థులు రూ.600 చెల్లించాలి. .అభ్యర్థులు పూర్తి వివరాలను అధికారిక వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చు.

# Previovs Paper

# APPSC Group-2 Mains

## జనరల్ స్టడీస్ పేపర్-2

( గత సంచిక తరువాయి)

**87.జన్యుపరంగా మార్పు చెందిన (జీఎమ్) పంటలకు సంబంధించిన ప్రాథమిక పర్యావరణ ఆందోళన ఏమిటి?**

1. జీఎమ్ కాని పంటలతో పర-పరాగసంపర్కం
2. పురుగుమందుల వాడకం తగ్గడం
3. దిగుబడి పెరగడం
4. నేల క్షీణత

**88.భారతదేశంలో జన్యుపరంగా మార్పు చెందిన జీవులను (జీఎమ్ఓలు) ఏ సంస్థ నియంత్రిస్తుంది?**

1. ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్‌యస్‌యస్ఏఐ)
2. జెనెటిక్ ఇంజనీరింగ్ అప్రైజల్ కమిటీ (జిఇఎసి)
3. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సిపిసిబి)
4. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసిఎఆర్)

**89.క్రింది వాటిలో వ్యవసాయంలో ఉపయోగించే పర్యావరణ అనుకూల సాంకేతికతకు ఏది ఉదాహరణ?**

1. జన్యుపరంగా మార్పు చెందిన పంటలు
2. సేంద్రీయ వ్యవసాయం
3. పురుగుమందుల పిచికారీ
4. రసాయన ఎరువులు

**90.పర్యావరణంపై సాంప్రదాయ వ్యవసాయం యొక్క ప్రభావాన్ని (ముఖ్యంగా నీటికొరత ఉన్న ప్రాంతాల్లో) తగ్గించగల సాంకేతికత ఏది?**

1. బిందు సేద్యం
2. రసాయన పురుగుమందులు
3. వరద నీటి పారుదల
4. ఏటా ఒకే పంటను ఒకే భూమిలో పండించుట (మోనోక్రాపింగ్)

**91.బయోరెమిడియేషన్ యొక్క ప్రాథమిక వినియోగం దేనికి?**

1. వాయు కాలుష్యం
2. నేల కాలుష్యం
3. శబ్ద కాలుష్యం
4. నీటిద్వారా వచ్చే వ్యాధులు

**92. చమురు చిందటాలను శుద్ధి చేయడానికి క్రింది వాటిలో ఏ బయో రెమిడియేషన్ పద్ధతిని ఉపయోగిస్తారు?**

1. ఫైటో రెమిడియేషన్
2. బయో అగ్మెంటేషన్
3. బయో వెంటింగ్
4. మైకో రెమిడియేషన్

**93.వ్యర్థ రకాన్ని దాని సరైన తొలగించే పద్ధతితో సరిపోల్చండి.**

| వ్యర్థ రకం | తొలగించే (డిస్పోజల్) పద్ధతి |
|---|---|
| ఎ. సేంద్రీయ వ్యర్థాలు | 1. దహనం |
| బి. ఈ-వేస్ట్ | 2. పదార్థములను కప్పి ఎరువు తయారు చేయుట (కంపోస్టింగ్) |
| సి. ప్రమాదకర వ్యర్థాలు | 3. వ్యర్థాలను గుంటలలో పూడ్చటం (ల్యాండ్ ఫిల్లింగ్) |
| డి. పగిలిన గాజు ముక్కలు | 4. పునర్ వినియోగం (రీసైక్లింగ్) |

కోడ్‌లు :

1. ఎ-2, బి-4, సి-1, డి-3
2. ఎ-4, బి-2, సి-3, డి-1
3. ఎ-2, బి-4, సి-3, డి-1
4. ఎ-4, బి-2, సి-1, డి-3

**94. వ్యర్థాలను పారవేసే పద్ధతిని దాని లాభాలు లేదా నష్టాలతో సరిపోల్చండి?**

| పారవేయు (డిస్పోజల్) పద్ధతి | లాభాలు/నష్టాలు |
|---|---|
| ఎ. ల్యాండ్ ఫిల్లింగ్ | 1. తక్కువధర, కానీ దీర్ఘకాలిక పర్యావరణ ప్రభావాన్ని కలిగి ఉంటుంది. |
| బి. దహనం | 2. వ్యర్థాల పరిమాణాన్ని తగ్గిస్తుంది, కానీ కాలుష్య కారకాలను విడుదల చేస్తుంది. |
| సి. కంపోస్టింగ్ | 3. బయోగ్యాస్ వంటి ఉపయోగకరమైన ఉప ఉత్పత్తులను ఉత్పత్తి చేస్తుంది, కానీ భూమి అవసరం. |
| డి. రీసైక్లింగ్ | 4. వనరులను సంరక్షిస్తుంది, కానీ మౌలిక సదుపాయాలు అవసరం. |

1. ఎ-2, బి-4, సి-1, డి-3
2. ఎ-4, బి-2, సి-3, డి-1
3. ఎ-1, బి-2, సి-3, డి-4
4. ఎ-4, బి-2, సి-1, డి-3



**95.ఘన వ్యర్థ నిర్వహణలో (సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్) సున్నా వ్యర్థాల విధానాన్ని (జీరో వేస్ట్ కాన్సెప్ట్) అనుసరించినందుకు గాను ఏ భారతీయ నగరం గుర్తింపు పొందింది?**

1. ముంబై
2. ఢిల్లీ
3. పూణె
4. ఇండోర్

**96.క్రింది వాటిలో ప్రపంచ వాతావరణ మార్పు (గ్లోబల్ క్లైమేట్ చేంజ్) యొక్క టిప్పింగ్ పాయింట్ ఏది?**

1. ఆర్కిటిక్ మంచు నష్టం
2. కార్బన్ డై ఆక్సైడ్ ఉద్గారాల తగ్గింపు
3. పెరిగిన అటవీ నిర్మూలన
4. సౌర వికిరణంలో తగ్గుదల.

**97.ఓజోన్ రంధ్రం ప్రధానంగా దీని విడుదల వలన ఏర్పడుతుంది?**

1. కార్బన్ డయాక్సైడ్
2. క్లోరోఫ్లోరో కార్బన్‌లు (సిఎఫ్‌సిలు)
3. నైట్రస్ ఆక్సైడ్
4. మీథేన్

**98.ఏ అంతర్జాతీయ ఒప్పందం వాతావరణ మార్పులను ఎదుర్కొవటానికి గ్రీన్‌హౌస్ ఉద్గారాలను తగ్గించటంపై దృష్టి సారించదు?**

1. మాంట్రియల్ ప్రోటోకాల్
2. క్యోటో ప్రోటోకాల్
3. పారిస్ ఒప్పందం
4. బాసెల్ కన్వెన్షన్

**99.వాతావరణ మార్పులపై భారతదేశం యొక్క జాతీయ కార్యాచరణ ప్రణాళిక (ఎన్ఎపిసిసి) వీటిని పరిష్కరించటం లక్ష్యంగా పెట్టుకుంది?**

1. గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలు మాత్రమే
2. వాతావరణ మార్పుల కోసం ఉపశమన మరియు అనుసరణ వ్యూహాలు
3. జీవవైవిధ్య పరిరక్షణ
4. వాయు కాలుష్య నియంత్రణ

**100.బ్లాక్ కార్బన్ యొక్క ఏ ముఖ్య లక్షణం గ్లోబల్ వార్మింగ్‌ను వేగవంతం చేస్తుంది?**

1. ఇది ఒక రకమైన మీథేన్
2. ఇది అసంపూర్ణ దహనం ద్వారా ఉత్పత్తి చేయబడిన స్వల్పకాలిక కాలుష్యం
3. ఇది సిఎఫ్‌సిల ద్వారావిడుదల చేయబడుతుంది.
4. ఇది నేరుగా ఓజోన్ పొరను క్షీణింపజేస్తుంది.

**101.పారిస్ ఒప్పందం ద్వారా నిర్దేశించబడిన ఉద్గారాల తగ్గింపు లక్ష్యాలకు క్రింది దేశాల్లో ఏది(వి) చట్టబద్ధంగా కట్టుబడి ఉంది (ఉన్నాయి)?**

1. యునైటెడ్ స్టేట్స్ మరియు చైనా
2. భారతదేశం
3. యూరోపియన్ యూనియన్
4. వీటిలో ఏవీ లేవు.

**102.వాతావరణ మార్పులపై భారతదేశ జాతీయ కార్యాచరణ ప్రణాళిక (ఎన్ఎపిసిసి) లో ఎన్ని ప్రధాన నియోగములు (మిషన్లు) చేర్చబడ్డాయి?**

1. 5
2. 8
3. 12
4. 10

**103.ప్రజారోగ్యంలో భారతదేశం ఎదుర్కొంటున్న ద్వంద్వ భారం ఏమిటి?**

1. అంటు మరియు సంక్రమించని (నాన్-కమ్యూనికేబుల్) వ్యాధుల పెరుగుదల రేట్లు.
2. అధిక భారం ఉన్న వైద్యులు మరియు ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలు.
3. బీమా మరియు ఆర్థిక అందుబాటు (యాక్సెస్) లేకపోవడం.
4. ఊబకాయం మరియు పోషకాహార లోపం రెండిటి యొక్క అధిక రేట్లు.

**104.సుస్థిర అభివృద్ధి భావన మొదట ఏ నివేదిక ద్వారా ప్రాచుర్యం పొందింది?**

1. యుఎన్‌డిపి నివేదిక 1992
2. ప్రపంచ బ్యాంకు నివేదిక 1985
3. బ్రంట్ ల్యాండ్ కమిషన్ నివేదిక 1987
4. రియో డిక్లరేషన్ 1992

**105.సుస్థిర అభివృద్ధి యొక్క కీలక లక్ష్యం ఏమిటి?**

1. పర్యావరణ ప్రభావాల పట్ల ఎలాంటి పట్టింపులేని ఆర్థిక వృద్ధి
2. సామాజిక సమానత్వం, ఆర్థిక వృద్ధి మరియు పర్యావరణ పరిరక్షణకు భరోసా
3. ప్రపంచ జనాభా పెరుగుదలను పరిమితం చేయడం.
4. అన్నిటికంటే పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించడం.

**106.క్రింది వాటిలో ఏది సుస్థిరత యొక్క మూడు స్తంభాలలో ఒకటి కాదు?**

1. పర్యావరణ సుస్థిరత
2. ఆర్థిక సుస్థిరత
3. సామాజిక సుస్థిరత
4. రాజకీయ సుస్థిరత

**107.ఐక్యరాజ్యసమితి ఎన్ని సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను (సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ (యస్‌డిజిలు) ఏర్పాటు చేసింది?**

1. 17
2. 10
3. 12
4. 20

**108.ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్‌తో సంబంధం లేని విషయం**

1. ఆరోగ్యమిత్ర
2. ఆరోగ్య ఐడి
3. సాండ్ బాక్స్
4. ఆరోగ్య సంరక్షణ నిపుణుల రిజిస్ట్రీ

**109.వృత్తాకార ఆర్థిక వ్యవస్థకు (సర్క్యులర్ ఎకానమీ) సంబంధించి క్రింది వాటిలో ఏది నిజం?**

1. ఇది శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గించడం పై దృష్టి పెడుతుంది.
2. ఇది వ్యర్థాలను తగ్గించడానికి పదార్థాల పునర్ వాడకం, పునర్వినియోగం (రీసైక్లింగ్) మరియు మరమ్మత్తులను పోత్సహిస్తుంది.
3. ఇది సరళ రేఖామార్గ (లీనియర్) ఆర్థిక వృద్ధిని ప్రోత్సహిస్తుంది.
4. ఇది కార్బన్ ఉద్గారాలను తగ్గించడంపైనే ప్రత్యేకంగా దృష్టి సారిస్తుంది.

**110.ఏ ప్రపంచ శిఖరాగ్ర సమావేశం (గ్లోబల్ సమ్మిట్) అజెండా (కార్యక్రమ పట్టిక) 21 మరియు రియో డిక్లరేషన్ (రియో ప్రకటన) ఆమోదించడానికి దారి తీసింది?**

1. క్యోటో ప్రోటోకాల్
2. ఎర్త్ సమ్మిట్ 1992
3. యుఎన్ క్లైమెట్ ఛేంజ్ కాన్ఫరెన్స్ 2015
4. వరల్డ్ హెల్త్ అసెంబ్లీ 2000

**111.భారతదేశంలో క్రింది వాటిలో ఏ ప్రజారోగ్య ప్రచారాన్ని పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడానికి ప్రారంభించారు?**

1. స్వచ్ఛ భారత్ అబియాన్
2. ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన
3. జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం
4. మిషన్ ఇంద్రధనుస్

**112.ఆయుష్మాన్ భారత్ ప్రాథమికంగా ఏ వర్గానికి ఆరోగ్య సంరక్షణను అందించటం లక్ష్యంగా పెట్టుకుంది?**

1. పట్టణ మధ్య తరగతి కుటుంబాలు
2. గ్రామీణ మరియు పేద జనాభా
3. వయో వృద్ధులు (సీనియర్ సిటిజన్లు)
4. ప్రభుత్వంతో సంబంధం లేని ఆరోగ్య సంరక్షణ ప్రదాతలు (ప్రైవేట్ హెల్త్‌కేర్ ప్రొవైడర్లు)

**జవాబులు :**

**87)1, 88)2, 89)2, 90)1, 91)2, 92)2, 93)1, 94)3, 95)4, 96)1, 97)2, 98)4, 99)2, 100)2, 101)4, 102)2, 103)4, 104)3, 105)2, 106)4, 107)1, 108)1, 109)2, 110)2, 111)1, 112)2**

